



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

EVENING EDITION

www.suryaa.com పేజీలు: 02 4PM


## నేడు కేసీఆర్ పుట్టినరోజు

నేడు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు. ఈ నేపథ్యంలో కేసీఆర్‌కు పలువురు ప్రముఖులు, పార్టీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు..'తెలంగాణ స్వాప్నికుడు, స్వరాష్ట్ర సాధకుడు, సుపరిపాలకుడు, ఉద్యమ నేత కేసీఆర్. కారణజన్ముడుగా.. చిరస్మరణీయుడుగా, ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే మహనీయుడుగా ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలి. అరవై ఏళ్ల స్వరాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసి, తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన తెలంగాణ తల్లి ముద్దు బిడ్డ కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు' అంటూ కేసీఆర్ వీడియోను షేర్ చేశారు. ఇక, బీఆర్ఎస్ నేతలు, మద్దతుదారులు కూడా కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## కాంగ్రెస్ నేతలతో ఈటల ఆసక్తికర భేటీ



### కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఉన్నారనే చర్చ?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు అనంతరం, కీలక నేతలు పార్టీలు మారుతున్నారు. ఇప్పటికే కొందరు బీఆర్ఎస్ నేతలు హస్తం గూటికి చేరగా.. ఇతర పార్టీల నేతలు కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఉన్నారనే చర్చ నడుస్తోంది. ఇక, తాజాగా పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పట్నం మహేందర్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావుతో కలిసి బీజేపీ నేత ఈటల



రాజేందర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై చర్చించినట్టు సమాచారం. దీంతో, ఈటల రాజేందర్ కూడా హస్తం గూటికి వెళ్తున్నారనే చర్చ మొదలైంది. అయితే, బీఆర్ఎస్ నుంచి ఈటల రాజేందర్ బయటకు వచ్చిన అనంతరం, ఆయన కాంగ్రెస్‌లో చేరుతారనే చర్చ నడిచింది. కానీ, అనూహ్యంగా ఈటల.. బీజేపీలో చేరారు. ఈ క్రమంలో హుజురాబాద్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ నుంచి ఈటల గెలుపొందారు. అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఈటల రాజేందర్ రెండు స్థానాల్లో(హుజురాబాద్, గజ్వేల్) పోటీచేసి ఓడిపోయారు. కాగా, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఈటల పోటీ చేస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈటల పార్టీ మారుతారా? లేక ఎన్నికల బరిలో నిలుస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇక, వీరి భేటీపై సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం ఊపందుకుంది. ఈటల కాంగ్రెస్‌లో చేరి కరీంనగర్‌లో నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.




## మెగా డీఎస్సీ కోసం మంత్రి బుగ్గన ఇంటి ముట్టడి..

'దగా డీఎస్సీ వద్దు.. మెగా డీఎస్సీ ముద్దు' అంటూ నంద్యాల జిల్లా డోన్‌లో ఎన్ఎస్‌యూఐ నాయకులు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇంటిని ముట్టడించారు. 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మంత్రికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఆందోళనకారులను పట్టుకునే ప్రయత్నంలో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ కింద పడిపోయారు. అనంతరం ఎన్ఎస్‌యూఐ నేతలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.




## 'గృహజ్యోతి' లబ్ధిదారులకు ఆధార్ అథెంటిఫికేషన్ తప్పనిసరి

ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించే గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు ఆధార్ అథెంటిఫికేషన్ తప్పనిసరి చేస్తూ సర్కారు నిర్ణయం తీసుకుంది. శుక్రవారం ఈ మేరకు లబ్ధిదారులకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పథకంలో భాగంగా లబ్ధిదారులు తమ ఆధార్ నంబర్‌ను కలిగి ఉన్నట్లు రుజువు సమర్పించాలని వెల్లడించింది. ఆధార్ లేని, ఇంకా నమోదు చేసుకోని అర్హులైన లబ్ధిదారులకు డిపార్ట్‌మెంట్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సౌకర్యం కల్పిస్తుందని పేర్కొంది. ఆధార్ బయోమెట్రిక్స్ ఫింగర్ ప్రింట్స్ రాని లబ్ధిదారులు ఐరిస్ స్కాన్, ఫేస్ అథెంటిఫికేషన్ వంటి ప్రత్యామ్నాయ విధానాల ద్వారా చేసుకోవాల్సి ఉంటుంది. ఫింగర్ ప్రింట్, ఐరిస్ రానీ వారు డిపార్ట్‌మెంట్ ఫిజికల్ ఆధార్ లెటర్ల ఆధారంగా లబ్ధి చేకూరుస్తుంది. క్యూఆర్ కోడ్‌ల ద్వారా, మొబైల్ ఓటీపీ ద్వారా ధృవీకరిస్తుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఆధార్ లేని వారు ఆధార్ ధ్రువీకరణ కోసం బ్యాంక్, పోస్టాఫీసు పాస్‌బుక్, పాన్ కార్డు, పాస్ పోర్ట్, రేషన్ కార్డు, ఓటరు కార్డు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, పత్రాలతో ఆధార్ నమోదు చేయించుకోవాలని పేర్కొంది. డిస్కంలు లబ్ధిదారులకు ఆధార్ అథెంటిఫికేషన్‌పై అవగాహన కల్పించేందుకు మీడియాలో ప్రచారం కల్పించాలని నోటిఫికేషన్‌లో పేర్కొంది.



## 15 ఏళ్ల వధువు.. 33 ఏళ్ల వరుడు!

తొమ్మిదో తరగతి చదువుతున్న 15ఏళ్ల బాలికకు కుటుంబీకులు, మధ్యవర్తులు కలిసి 33 ఏళ్ల వ్యక్తితో బాల్య వివాహం జరిపించారు. విషయం ఏడాది తర్వాత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలికను భర్త వేధింపులకు గురిచేయడంతో ఆమె తన కుటుంబ సభ్యులకు తెలియజేసింది. విషయం ఆనోటా.. ఈనోటా బయట పడడంతో పాఠశాలలో జగిత్యాల జిల్లా బాలల కమిషన్ విద్యార్థి వివరాలు సేకరించింది. జిల్లా బాలల సంరక్షణ అధికారులకు సమాచారం అందజేశారు. దీంతో జిల్లా అధికారులు బేలలోని ఆమె అత్తారింటికి వెళ్లి బాధితురాలిని తీసుకొచ్చారు. జిల్లా కేంద్రంలోని బాలసదన్‌లో ఉంచారు. బేల పోలీసుస్టేషన్‌లో బాల్య వివాహం కేసు నమోదైంది.



### ఇరిగేషన్‌పై శ్వేతపత్రం

# బీఆర్ఎస్ కారణంగా డేంజర్ జోన్‌లో ప్రాజెక్టులు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్

తెలంగాణ అసెంబ్లీలో ఇరిగేషన్ శాఖపై వాడీవేడి చర్చ నడుస్తోంది. ఇరిగేషన్ శాఖపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ సర్కార్ పాలన, నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, మంత్రి ఉత్తమ్ కుమార్ సభలో నీటి పారుదల శాఖపై శ్వేత పత్రం విడుదల చేశారు. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో విస్తరుపోయే విషయాలను కాగ్ చెప్పింది. కాగ్ సూచించిన అంశాలపై ఖచ్చితంగా విచారణ చేస్తాం. గతంలో జరిగిన వేల కోట్ల పనులను పక్కన పెట్టి రీ-డిజైన్ పేరుతో ప్రాజెక్ట్‌లను కొనసాగించారు.

81వేల కోట్ల ప్రాజెక్టుకు CWC అనుమతి ఇస్తే ఒక లక్ష 47వేల కోట్ల అంచనాలకు పెంచారు.

2014 వరకు నీటి పారుదల సామర్థ్యం 57.79 లక్షల ఎకరాలు.

మొత్తం ఖర్చు 54,234కోట్లు.

2014 వరకు ఒక్కో ఎకరానికి 93 వేల కోట్ల ఖర్చు.

2014-23 వరకు ఇరిగేషన్ ఖర్చు 1.81లక్షల కోట్లు.

కొత్త ఆయకట్టు 15.81లక్షల ఎకరాలు.

ఒక్కో ఎకరం ఖర్చు 14.45లక్షలు.

పీక్ ఎనర్జీ డిమాండ్ ఉన్న రోజు 203 మిలియన్ యూనిట్లు విద్యుత్ అవసరం.

- కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం పరిస్థితి చుస్తే ఖర్చు రెండు లక్షలకు పోయే ప్రమాదం ఉంది. మొత్తం తెలంగాణ రాష్ట్రానికి అవసరమయ్యే కరెంట్.. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక్కరోజుకే అవసరమవుతుంది. ఏడాదికి పదివేల ఐదు వందల కోట్లు కరెంట్ బిల్లులు కాళేశ్వరానికి అవసరం అవుతుంది.
- మల్లన్న సాగర్ విషయంలో గత ప్రభుత్వం గొప్పలు చెప్పింది. మల్లన్న సాగర్ కూడా ప్రమాదంలో ఉందని కాగ్ రిపోర్ట్ ఇచ్చింది. మల్లన్న సాగర్ కింద గ్రామాలు ప్రమాదంలో ఉన్నాయని CAG స్పష్టం చేసింది.





- అన్నారం బ్యారేజ్‌లో నిన్నటి నుంచి లీక్ మొదలైంది. NDSAకు సమాచారం ఇస్తే నీళ్లను వదిలిపెట్టాలని వాళ్ళు సూచించారు. మేడిగడ్డ తరహాలో అన్నారం కుంగిపోయే ప్రమాదం ఉందని NDSA రిపోర్ట్ ఇచ్చింది. ప్రాజెక్టు ఆపరేషన్ చేయలేదు.
- 1800 కోట్లకు మేడిగడ్డ టెండర్ పిలిచి నాలుగు వేలకోట్లు చెల్లించారు. మేడిగడ్డ పనికి రాదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ పేర్కొంది. డిజైన్, క్వాలిటీ లోపం స్పష్టంగా ఉంది.

అక్టోబర్‌లో డ్యామ్ డ్యామేజ్ అయిన సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నా కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

- మేడిగడ్డ మాత్రమే కాదు అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల నిర్మాణంలోనూ క్వాలిటీ లేదు. కాళేశ్వరం నిర్మాణంలో అలసత్వం వహించిన అధికారులను ఇప్పటికే కొందరిని తొలగించాం.
- ప్రాజెక్ట్‌ల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంది. శ్రీశైలం నుంచి అదనపు నీటిని ఏపీ వాడుకుంటున్నా బీఆర్ఎస్ పట్టించుకోలేదు. కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం యథేచ్ఛగా మళ్లించుకుంది.
- కృష్ణా నీటి వాటాలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. కృష్ణా జలాల్లో తెలంగాణ వాట 68 శాతం ఉంటే గత ప్రభుత్వం 50 శాతం మాత్రమే అడిగింది. పోలింగ్ రోజు ఏపీ ప్రభుత్వం సాగర్ నుంచి అదనపు నీటిని తీసుకుంది. కృష్ణా నదిపై ఏపీ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లు కడుతుంటే బీఆర్ఎస్ మాత్రం ప్రేక్షక పాత్ర పోషించింది. కాంట్రాక్టర్లకు వేల కోట్లును కట్టబెట్టారు.
- గత ప్రభుత్వం కేఆర్ఎంబీకి ప్రాజెక్ట్‌లు అప్పగిస్తూ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. అద్భుతమైన ప్రాజెక్ట్ అని చెప్పకున్న కాళేశ్వరం మూడేళ్లలోనే కుంగిపోయింది. ఇలా కావడంతో బీఆర్ఎస్ ప్రభుత్వమే నీళ్లను నింపే ప్రక్రియను ఆపేసింది.
- కడెం ప్రాజెక్ట్‌ను పట్టించుకోకపోవడంతో గేటు కొట్టుకుపోయింది. దీంతో, ఈ ఏడాది యాసంగిలో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. మూసీ ప్రాజెక్ట్ గేటు కూడా కొట్టుకుపోయింది.
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఒకే టెక్నాలజీతో కట్టారు.
- ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఉమ్మడి రాష్ట్రంలోనే పూర్తి అయ్యింది. ఉమ్మడి ఏపీలో పలు ప్రాజెక్ట్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. గత పదేళ్లలో ప్రాజెక్ట్‌లకు అనాలోచితంగా ఖర్చు చేశారు. ఆర్థిక క్రమశిక్షణతో ప్రాజెక్ట్‌లను నిర్మించాలి. ఐదేళ్లలోనే కాళేశ్వరం మూలకు పడింది.
- తెలంగాణ రైతుల ప్రయోజనాలకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మూడు బ్యారేజ్‌లను NDSAకు అప్పగించి విచారణ చేయిస్తాం. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లపై విచారణ NDSA రిపోర్ట్‌తో చర్యలు తీసుకుంటాం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏడు లక్షల ఆయకట్టు ఏర్పాటు చేస్తాము.

## చాలా హాట్‌గా శ్రద్ధా దాస్

ఖాతాలో గ్లామరస్ చిత్రాలను షేర్ చేసింది.ఈ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు శ్రద్ధా చిత్రాలను ఎంచుకుంటున్నారు.శ్రద్ధా దాస్ చాలా హాట్‌గా కనిపిస్తోంది. ఈ నటి విభిన్నమైన భంగిమల్లో నటిస్తుండగా.. కిల్లర్ లుక్‌ని చూసి అభిమానులు కూడా ఆమెపై క్రేజీ అయిపోయారు. ఆమె చిత్రాలను అభిమానులు ఎంతగానో ఇష్టపడుతున్నారు శ్రద్ధాదాస్ తన అద్భుతమైన నటనతో లక్షలాది మంది హృదయాలను గెలుచుకుంది. శ్రద్ధా దాస్ తన గ్లామర్ చిత్రాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూనే ఉంటుంది.శ్రద్ధా దాస్ 1987లో ముంబైలో జన్మించింది. ముంబైలో జన్మించిన శ్రద్ధా బెంగాలీ కుటుంబానికి చెందినది.



# పుష్ప 2లో దిశా పటానీ?

పుష్ప 2 చిత్రంలోనూ స్పెషల్ సాంగ్ ఉంటుందట. అయితే ఈ పాటలో నటించనున్న హీరోయిన్ గురించి నిత్యం ఏదోక అప్డేట్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా నుంచి శ్రీలీల వరకు అందరి పేర్లు వినిపించాయి. కానీ ఇప్పటివరకు ఎలాంటి క్లారిటీ రాలేదు. తాజాగా మరో బ్యూటీ పేరు వినిపిస్తుంది. తాజా నివేదికల ప్రకారం ఈ లోని స్పెషల్ సాంగ్ లో బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ కనిపించనుందని తెలుస్తోంది. ఈ ముద్దుగుమ్మ బాఘీ 3, భరత్, మలంగ్ వంటి చిత్రాలలో ఆమె గ్లామర్ పాత్రలు, డాన్స్ తో పాపులర్ అయ్యింది. పుష్ప 2 స్పెషల్ సాంగ్ కోసం ఇప్పటికే దిశాను సంప్రదించగా.. ఆమె సైతం ఓకే చెప్పేసిందని తెలుస్తోంది. ఈ ట్రాక్‌ని తన పెప్పీ, ఎనర్జిటిక్ ట్యూన్‌లకు ఫేమస్ అయిన దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేయనున్నాడు. పుష్ప: రూల్ ప్రస్తుతం హైదరాబాద్‌లో చివరి దశ షూటింగ్‌లో ఉంది. ఈ ను మార్చి చివరినాటికి పూర్తి చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ 2024 సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాలలో ఒకటి. ఇందులో రష్మిక, ఫహాద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలకపాత్రలలో కనిపించనున్నారు. డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.





ట్రంప్‌నకు మరో షాక్..

# మోసం కేసులో రూ.3వేల కోట్ల జరిమానా

అమెరికా అధికార పీఠాన్ని రెండోసారి దక్కించుకోవాలని కలల కంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలు కేసుల్లో నేరాభియోగాలు ఎదుర్కొంటున్న ఆయనకు తాజాగా న్యూయార్క్ కోర్టు మరో గట్టి షాకిచ్చింది. పలు బ్యాంకులను మోసం చేసిన కేసులో 364 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.3వేల కోట్లకు పైమాటే) పెనాల్టీ విధించింది. ట్రంప్ తన ఆస్తుల మొత్తాన్ని వాస్తవిక విలువ కంటే అధికంగా చూపి బ్యాంకులను, బీమా సంస్థలను మోసం చేశారని ఆరోపణలు వచ్చాయి. కొన్నేళ్ల పాటు ఇలా మోసపూరితంగా వ్యాపార రుణాలు, బీమా పొందారన్న అభియోగాలపై కేసు నమోదైంది. న్యూయార్క్ అటార్నీ జనరల్, డెమొక్రాట్ నేత లెటిటియా జేమ్స్ ఈ దావా వేయగా.. దీనిపై ఇటీవల రెండున్నర నెలల పాటు న్యాయస్థానం విచారణ జరిపింది. ఇందులో ట్రంప్‌పై అభియోగాలు రుజువవడంతో 365 మిలియన్ డాలర్ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు వెలువరించారు. అంతేగాక, మూడేళ్ల పాటు న్యూయార్క్‌కు చెందిన ఏ సంస్థలోనూ ఆయన ఆఫీసర్ లేదా డైరెక్టర్‌గా ఉండకూడదంటూ నిషేధం విధించారు. ఇది సివిల్ కేసు కావడంతో జైలు శిక్ష వేయట్లేదని తెలిపారు. ఈ తీర్పుపై తాము అప్పీల్‌కు వెళ్తామని ట్రంప్ తరఫు న్యాయవాదులు వెల్లడించారు. రెండోసారి వైట్‌హౌస్‌కు వెళ్లేందుకు అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ట్రంప్‌నకు గత కొంతకాలంగా న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు కేసుల్లో ఆయనపై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్(80)కు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.692.4 కోట్లు) అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల జరిమానా పడింది. ఇక, 2022లో పన్ను చెల్లింపులకు సంబంధించిన మోసం కేసులో ట్రంప్ ఆర్గనైజేషన్‌కు 1.6 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించారు.



## పాకిస్థాన్ పార్లమెంట్‌లో ప్రతిపక్షంలో కూర్చోనున్న ఇమ్రాన్ ఖాన్ పార్టీ

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ తెహ్రీక్ ఈ-ఇన్సాఫ్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ పార్లమెంట్‌లో ప్రతిపక్ష స్థానంలో కూర్చోవాలని నిర్ణయించింది. ఇటీవలే జరిగిన పాకిస్థాన్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిచినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సరైన వాతావరణం లేకపోవడంతో పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పీటీఐకి చెందిన బారిస్టర్ అలీ సయూఫ్ ప్రకటించారు. పార్టీ తన ప్రధాన మంత్రి అభ్యర్థిగా ఉమర్ అయూబ్ ఖాన్, పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థి అస్లాం ఇక్బాల్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించిన ఒక రోజు తర్వాత పీటీఐ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఇస్లామాబాద్‌లో అలీ సయూఫ్ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ సూచనల మేరకు ప్రతిపక్షంలో కూర్చోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.



## రాజ్‌కోట్ టెస్టులో నల్ల బ్యాడ్జీలతో భారత జట్టు

ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్‌లో జరుగుతున్న మూడో టెస్టులో భారత జట్టు నల్ల బ్యాడ్జిలతో ఆడుతోంది. టీమిండియా క్రికెటర్లంతా మూడో రోజు చేతికి నల్ల రిబ్బన్ కట్టుకొని మైదానంలోకి దిగారు. ఇటీవలే కన్నుమూసిన మాజీ కెప్టెన్ దత్తాజీరవు గైక్వాడ్ గౌరవార్థం రోహిత్ సేన బ్లాక్ బ్యాడ్జీలు ధరించింది. వృద్యాప్య సమస్యలతో బాధపడుతున్న దత్తాజీరావు ఫిబ్రవరి 13న మరణించాడు. అప్పటికీ అతడికి 95 ఏండ్లు. 1959 ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా దత్తాజీరావు కెప్టెన్‌గా వ్యవహరించాడు.



## సీమంతం కోసం డ్రై ఫ్రూట్ జ్యులరీ

ఇంట్లో ఫంక్షన్ ఉంటే.. ఆడవాళ్లు తయార్యే తీరే వేరుంటుంది. పెండ్లిల్లకు ముస్తాబు అవ్వడం మరొకెత్తు. అందంగా కనిపించేందుకు మేకప్ వేసుకోవడం.. ఖరీదైన నగలు ధరించడం ఆడవాళ్ల ప్రత్యేకతే. ఇక ఇప్పుడు ఇన్‌స్టాలో ఓ వీడియో అందర్నీ తికమక పెట్టిస్తోంది. సీమంతం కోసం ఓ మహిళ చాలా అందరంగా తయారైంది. పట్టు చీరను కట్టుకున్న ఆ సుందరి.. తన ఒంటి నిండా నగలు ధరించింది. అయితే ఆ నగలు అసలైనవి కావు. ఆమె వేసుకున్నది డ్రై ఫ్రూట్స్‌తో తయారైన ఆభరణాలు. కాజు, బాదాం, పిస్తాలతో ఆభరణాలను తయారు చేశారు. బలమైన ఆహారపదార్థాలతో చేసిన దండలను ఆమె మెడలో, సిగలో, చేతిలో వేసుకున్నది. నక్లెస్, గాజులు, చెవిపోగులు, హెయిర్ బ్యాండ్, వడ్డాణం.. లాంటి ఆభరణాల స్టయిల్‌లో ఆమె డ్రై ఫ్రూట్స్, నట్స్‌తో చేసిన వస్తువులను ఆమె ధరించింది. ఇప్పుడు ఆ వీడియో ఇన్‌స్టాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోను ఇప్పటికే కోటి మందికిపైగా చూశారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్



లిక్కర్ పాలసీ కుంభకోణం కేసుకు సంబంధించిన వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి,ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫిర్యాదుపై ఇటీవల కోర్టు ఆయనకు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నేడు ఆయన వర్చువల్‌గా రౌస్ అవెన్యూ కోర్టు ముందు హాజరయ్యారు. అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరగా.. కోర్టు అందుకు అంగీకరించింది. మరోవైపు కేజ్రీవాల్ దరఖాస్తుకు ఈడీ తరఫున న్యాయవాది ఏఎస్‌జీ రాజు సైతం అభ్యంతరం వ్యక్తంచేయలేదు. దీంతో.. మార్చి 16వ తేదీకి తదుపరి విచారణ వాయిదా వేసింది కోర్టు. మరో లిక్కర్ కేసులో.. మనీలాండరింగ్ కేసు కింద విచారణకు హాజరు కావాల్సిందిగా కేజ్రీవాల్ కు తాజాగా ఆరోసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 19వ తేదీన తమ ముందు హాజరుకావాలని ఆ సమన్లలో కోరింది. అంతకు ముందు ఆయనకు ఐదుసార్లు జారీ చేసినా విచారణకు గైర్హాజరు కావడంతోనే ఈడీ కోర్టును ఆశ్రయించింది. ఈ తరుణంలో.. ఎల్లుండి విచారణకు హాజరు అవుతారా? అనే సస్పెన్స్ నెలకొంది.

# విశ్వక్ సేన్ గామి టీజర్ రిలీజ్




టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'గామి'. చాందిని చౌదరి కథానాయిక నటిస్తున్న ఈ సినిమాకు విద్యాధర్ కాగిత దర్శకత్వం వహిస్తున్నాడు. క్రౌడ్ ఫండింగ్‌లో భాగంగా చేసిన ఈ సినిమాకు కార్తీక్ శబరీష్ నిర్మాత. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గామి మేకింగ్ వీడియో విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ టీజర్ ట్రైలర్ విడుదల చేశారు.స్టోరీ ఏమి చెప్పకుండా సినిమాలోని పాత్రలను రివీల్ చేశారు మేకర్స్. ఈ మూవీపై దర్శకుడు మాట్లాడుతూ.. మానవ స్పర్శ లేని జీవితాన్ని ఊహించలేం. అలాంటి సమస్యనే ఎదుర్కొంటున్న అఘోర శంకర్ హిమాలయాల్లో చేసే సాహసోపేతమైన ప్రయాణమే ఈ చిత్రం అంటూ తెలిపింది. ఇక ఈ సినిమాను మార్చి 08న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అభినయ, మహ్మద్ సమద్, హారిక పెడద, దయానంద్ రెడ్డి, శాంతి రావు, మయాంక్ పరాఖ్, జాన్ కొట్టోలీ, బొమ్మ శ్రీధర్, రజనీష్ శర్మ, శరత్ కుమార్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.




## 'జోకర్' మళ్లీ వచ్చేస్తున్నాడు!

హాలీవుడ్ జోకర్ మళ్లీ వస్తున్నాడు. హాలీవుడ్ మ్యూజికల్ సైకలాజికల్ థ్రిల్లర్ ఫిల్మ్ 'జోకర్'. జోక్విన్ ఫీనిక్స్ ప్రధాన పాత్రలో టాడ్ ఫిలిప్స్ డైరెక్షన్‌లో రూపొందిన ఈ సినిమా 2019లో విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ' సినిమాకు సీక్వెల్‌గా 'జోకర్ 2' (జోకర్: ఫోలీ ఎ డ్యూక్స్)ను ప్రకటించారు టాడ్ ఫిలిప్స్. ఈ చిత్రంలో జోక్విన్ ఫీనిక్స్‌తో పాటు లేడీ గగా మరో లీడ్ రోల్ చేస్తున్నారు. జాజై బీట్జ్ మరో లీడ్ రోల్‌లో కనిపిస్తారు. లాస్ ఏంజిల్స్, న్యూయార్క్, న్యూ జెర్సీ లొకేషన్స్‌లో చిత్రీకరణ జరిపారు. ఈ చిత్రం ట్రైలర్ ఏప్రిల్ 4న విడుదల కానుం దని హాలీవుడ్ టాక్. సినిమాను ఈ ఏడాది అక్టోబరు 4న విడుదల చేయాలనుకుంటున్నారు. టాడ్ ఫిలిప్స్, బ్రాడ్లీ కూపర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా వార్నర్ బ్రదర్స్ డిస్ట్రిబ్యూట్ చేయనుంది.

## ఓటీటీలోకి నా సామిరంగ

టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ ఆశికా రంగనాథ్ హీరోయిన్ గా దర్శకుడు విజయ్ బిన్నీ తెరకెక్కించిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ హిట్ "నా సామిరంగ" కోసం అందరికీ తెల్సిందే. మరి సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ చిత్రం నాగ్ కెరీర్ లో మరో సంక్రాంతి హిట్ గా నిలిచింది. అయితే సంక్రాంతికి వచ్చిన చిత్రాల్లో దాదాపుగా అన్ని సినిమాలు కూడా ఓటీటీలో స్ట్రీమింగ్ కో వచ్చేసాయి. ఫైనల్ గా ఇప్పుడు నా సామిరంగ కూడా వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు డిస్నీ + హాట్ స్టార్ వారు సొంతం చేసుకోగా అందులో ఈ చిత్రం ఈరోజు నుంచి అందుబాటులోకి వచ్చేసింది. మరి ఇప్పుడు ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ని చూసి ఎంజాయ్ చేయాలి అనుకునే వారు హాట్ స్టార్ లో వీక్షించవచ్చు. ఇక ఈ సినిమాలో అల్లరి నరేష్, రాజ్ తరుణ్, మిర్నా , రుక్షర్ ధిలాన్ తదితరులు నటించగా ఎం ఎం కీరవాణి సంగీతం అందించారు.

